క్లుప్తంగా

మూడు నామినేషన్ల తిరస్కరణ

● మొత్తం 17 కాగా, 14 ఆమోదం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ గోపాలకృష్ణ

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్‌ఓ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన అనంతరం మీడియాతో ఆర్‌ఓ మాట్లాడారు. మొత్తం 17 మంది అభ్యర్థులు 35 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు చెప్పారు. ప్రధాన పార్టీలైన వైఎస్సార్ సీపీ, టీడీపీ, కాంగ్రెస్‌ల తరపున డమ్మీలుగావేసిన అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్‌ఓ తెలిపారు. ప్రధాన అభ్యర్థులకు, డమ్మీలుగా వేసిన అభ్యర్థులకు ప్రతిపాదించిన సభ్యులు ఒకరే కావడంతో ప్రత్యామ్నాయంగా వేసిన మూడు పార్టీల అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించడంతో ఇక 14 మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. వారిలో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు సమయం ఉందన్నారు. ఆ తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల లిస్టను ప్రకటించి స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నట్లు ఆర్‌ఓ తెలిపారు.

రేపటి నుంచి ఎమ్మెల్యే బాలినేని రోడ్ షో

● విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ కొత్తపట్నం మండల అధ్యక్షుడు వీరరాఘవరావు పిలుపు

కొత్తపట్నం: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు కొత్తపట్నం మండలంలో రోడ్ షో నిర్వహిస్తారని, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు పిలుపునిచ్చారు. 28న ఉదయం 8 గంటలకు ఆలూరు, 9.30 గంటలకు గాదెపాలెం, 10.30కు బీరంగుంట, మధ్యాహ్నం భోజన విరామం, సాయంత్రం 3 గంటలకు మోటుమాల, 4 గంటలకు గుండమాల, 5 గంటలకు పిన్నింటివారిపాలెం, 6 గంటలకు పాదర్తి, రాత్రి 7 గంటలకు రంగాయపాలెం, 8 గంటలకు కె.పల్లెపాలెంలో రోడ్ షో జరుగుతుందన్నారు. 29న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొత్తపట్నంలో రోడ్ జరుగుతుందన్నారు. భోజనం అనంతరం అమరా గార్డెన్‌లో మండలంలోని పాస్టర్లతో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. అనంతరం 3 గంటలకు గమళ్లపాలెం, 4 గంటలకు వజ్జిరెడ్డిపాలెం, 5 గంటలకు రాజుపాలెం, 6 గంటలకు ఈతముక్కలలో యానాది కాలనీ, వెంకటేశ్వరకాలనీ, కృపానగర్, సంజీవయ్యకాలనీలో రోడ్ షో జరుగుతుందన్నారు. ఈ నెల 30న మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు ఈతముక్కల, సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు మడనూరు, 9 గంటల నుంచి సంకువారిగుంట గ్రామాల్లో రోడ్ షో జరుగుతుందని వీరరాఘవరావు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, కో ఆప్షన్ మెంబర్, మండల సచివాలయ కన్వీనర్, మండల యూత్ అధ్యక్షులు, గృహసారథులు, బూత్ కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ గ్రామాల అధ్యక్షులు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

● అవగాహన కల్పిస్తూ రూపొందించిన సైకత శిల్పాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్



సైకత శిల్పం వద్ద కలెక్టర్ దినేష్‌కుమార్, ఇతర అధికారులు, సైకత శిల్పి

ఒంగోలు అర్బన్: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వెలుపల ప్రజలకు అవగాహన కల్పించేలా రూపొందించిన సైకత శిల్పాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటరుకు అవగాహన కల్పించేలా స్వీప్ కార్యక్రమాల ద్వారా చైతన్యపరుస్తున్నామన్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్ దాదాపు 30 టన్నుల ఇసుకతో ఓటుపై అవగాహన శిల్పాన్ని చక్కగా రూపొందించారని అభినందించారు. కలెక్టర్‌తో పాటు స్వీప్ నోడల్ అధికారి బీ రవి, జ్యోతి, ఆర్డీఓ సుబ్బారెడ్డి, స్వీప్ అధికారులు పాల్గొన్నారు. మే 13వ తేదీ ఓటర్లంతా ఓటు వినియోగించుకునేలా రూపొందించిన పోస్టర్, అవగాహన ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు.

మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే



పిడతలపూడిలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు



చేకూరపాడులో మంత్రి మేరుగు నాగార్జునకు హారతిస్తున్న మహిళలు

● ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున

● చేకూరపాడు, చవటపాలెం గ్రామాల్లో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

నాగులుప్పలపాడు: ప్రతి ఇంటికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వమే మళ్లీ రాబోతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. గడపగడపకు నాగార్జున కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని చేకూరపాడు, చవటపాలెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జునకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ కూటమి పేరుతో కుట్రలు పన్నుతున్న నాయకులకు త్వరలో ప్రజలు సరైన సమాధానం చెప్పాలన్నారు. వ్యవస్థలకు ప్రయోజనం చేకూర్చే అంశాలే కాకుండా ప్రతి ఒక్కరికీ మంచి చేయాలనే సంకల్పంతో పనిచేసిన జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు ఇచ్చే తీర్పు ఎలా ఉండాలంటే.. గుంపులుగా వచ్చే నాయకులకు చెంప చెళ్లుమనిపించేలా ఉండాలని కోరారు. జగనన్న ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తోందని, అలా కాకుండా వాటాల కోసం వెంపర్లాడే బూటకపు రాజకీయ నాయకుల మాటలు, అబద్ధపు హామీలు, మోసాలకు బలికావద్దని కోరారు. చంద్రబాబు జీవితంలో ఇచ్చిన మాట మీద ఏనాడూ నిలబడలేదని వివరించారు. అలాంటి మోసగాడిని ముఖ్యమంత్రిని చేయడానికి కొంత మంది ప్యాకేజీలతో ప్రజలను మాయచేయడానికి వచ్చారన్నారు. వాళ్ల అసలు రంగు తెలిసేలా ప్రజా తీర్పు ఉండాలని కోరారు. ముందుగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మేరుగు నాగార్జున నివాళులర్పించారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీను, నాయకులు పోలినేని కోటేశ్వరరావు, కుమ్మారి సుధాకర్, ఎంపీటీసీ గుండాల సంతోష్, హరిబాబు, సర్పంచ్ కాట్రగడ్డ వనజా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మన్నె వెంకటేశ్వర్లు, చంద్రయ్య, రాయపూడి శ్రీను, ఆనంద్, వీరయ్య, శావా కోటేశ్వరరావు, కందుల దానియేలు తదితరులు పాల్గొన్నారు.

పిడతలపూడిలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు...

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): చీమకుర్తి రూరల్ గ్రామాల్లో జోరుగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. పిడతలపూడి గ్రామ టీడీపీ నాయకులు సొంగ మాలిక్‌బాబు, తుమ్మ చిన్న కుటుంబాలు టీడీపీ నుంచి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. సొసైటీ మాజీ ప్రెసిడెంట్ మేకల వీరారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో పార్టీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి మంత్రి నాగార్జున ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా దోశలు పోసి ఆకట్టుకుంటున్న బాలినేని శచీదేవి

ఒంగోలు అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి

● ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని సతీమణి శచీదేవి

ఒంగోలు: ఒంగోలు అభివృద్ధికి తమకు మరో అవకాశం ఇవ్వాలని, గొప్పగా అభివృద్ధి చేస్తామని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని 25వ డివిజన్ పరిధిలో శుక్రవారం ఉదయం మహిళలతో మమేకం–స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమం నిర్వహించారు. వడ్డిపాలెం, వంటవారి కాలనీలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శచీదేవి మాట్లాడుతూ 25వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను వాసన్న పూర్తి చేశారన్నారు. డివిజన్‌లో గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒంగోలు అభివృద్ధికి మారుపేరే వాసన్న అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, అప్పుడే పేదలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా వస్తాయని తెలిపారు. ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని కోరారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా గంటాపాలెంలోని పార్వతీదేవి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని శచీదేవి ప్రారంభించారు. భీమరాజుపాలెం, బండారుపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), దాసరి నారాయణరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు పట్నం మధుసూదన్, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, కన్వీనర్లు తుల్లి, శివ, అజయ్, ఎస్.సుభాషిణి, ఏ తిరుపతి, చలం, తిపురం మల్లి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి అయినాబత్తిన సునీత



అయినాబత్తిన సునీతకు వైఎస్సార్ సీపీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు: మహిళాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితురాలై వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు అయినాబత్తిన సునీత తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక 36వ డివిజన్‌లో ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రోడ్ షో సందర్భంగా శిద్దా హనుమంతరావు నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అయినాబత్తిన సునీత స్వచ్ఛందంగా తాను వైఎస్సార్ సీపీలో చేరాలనుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ఆమెకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మహిళలకు సీఎం అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నిజంగా మహిళలకు ఇది ఒక వరమని అన్నారు. ఆయనే మరోమారు ముఖ్యమంత్రి కావడం ద్వారా మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించుకున్నవారమవుతామని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ మహిళాభివృద్ధికి, మహిళల సంక్షేమానికి సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. మహిళలు త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ ఢాకా సుజాత హనుమారెడ్డి, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు కటారి శంకర్, మరో కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు ఆమోదం పొందిన అభ్యర్థులు వీరే

ఒంగోలు అర్బన్: ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం 32 మంది అభ్యర్థులు 61 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వాటిలో ఏడుగురి నామినేషన్లను తిరస్కరించగా, 25 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఆమోదం పొందిన అభ్యర్థుల్లో వైఎస్సార్ సీపీ నుంచి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈదా సుధాకర్‌రెడ్డి, టీడీపీ నుంచి మాగుంట శ్రీనివాసులరెడ్డి, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి లక్ష్మీనారాయణ ధరణికోట, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఉరుసు వీణ, జాతీయ జనసేన పార్టీ నుంచి కొనింటి పవన్‌కళ్యాణ్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొమ్ము యోహాను, సమాజ్‌వాదీ పార్టీ నుంచి వెంకటేశ్వర్లు పాశం, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి సూర్యతేజ కోట, స్వతంత్ర అభ్యర్థులుగా అకుమల్ల మల్లికార్జునరెడ్డి, ఉసురుపాటి మధుబాబు, కరటపు రాజు, కోట వంశీకృష్ణ, గుద్దంటి శేషుబాబు, దేవిరెడ్డి బాలాంజనేయులు, పాదిలి రాంబాబు, బుచి ఏడుకొండలు, బొద్దు క్రాంతికుమార్, బొంత రంగారెడ్డి, మోహన్‌గౌడ్ జె.వి, యర్ర దశరథరామయ్య, రాయపాటి జగదీష్, వేషపోగు గురవబాబు, సింగమనేని శ్రీకాంత్, హరిప్రసాద్ తుపాకుల ఉన్నారు.

అదేవిధంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్లు ఆమోదం పొందిన వారిలో వైఎస్సార్ సీపీ నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాగలక్ష్మి తురకపల్లి, బహుజన సమాజ్ పార్టీ నుంచి వెంకటస్వామి, టీడీపీ నుంచి దామచర్ల జనార్దనరావు, జై మహాభారత్ పార్టీ నుంచి సింగమనేని శ్రీకాంత్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బ్రహ్మనాయుడు బిల్లా, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి రాజగోపాల్‌రెడ్డి వల్లంరెడ్డి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి మిట్నసాల చైతన్యప్రసాద్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి యోగనంద్ అమంచర్ల, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లా సతీష్‌కుమార్, జాతీయ జనసేన పార్టీ నుంచి కొంకనాల గోపీచంద్, స్వతంత్ర అభ్యర్థులు కలిపి 29 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి.

వాసన్న గెలుపే లక్ష్యం

● దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం



కొత్తమామిడిపాలెంలో ప్రచారం చేస్తున్న చప్పిడి వెంగళరావు, తదితరులు

ఒంగోలు: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ముమ్మరంగా ప్రచారం ప్రారంభించారు. శుక్రవారం కొత్త మామిడిపాలెం, వెంగముక్కలపాలెం, యరజర్ల, చెరువుకొమ్ముపాలెం, గద్దలగుంట, మామిడిపాలెం, విశ్వాస్‌నగర్, జక్రయ్య నగర్, సంజయ్ గాంధీ కాలనీలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు విస్తృతంగా పర్యటించారు. దళిత గిరిజన బహుజన ముస్లిం క్రిస్టియన్ల అభివృద్ధికి జగనన్న చేసిన కృషి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. వాటితో రూపొందించిన సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం అనే కరపత్రాన్ని పంపిణీ చేశారు. జగనన్న బలపరిచిన సుదీర్ఘ పరిపాలనాధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్రంలోనే ఒంగోలు నియోజకవర్గానికి అత్యధిక బడ్జెట్ తెప్పించిన ఘనత వాసన్నకే దక్కిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మనముందుకు వస్తున్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమితోపాటు కాంగ్రెస్ కూటమిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, దళిత నాయకులు గంగవరపు శేఖర్, చవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై దృష్టి సారించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

● కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: ఎండలు ముదురుతున్నాయి.. తాగునీటిపై దృష్టి సారించాలని కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ ఉన్నందున కేవలం ప్రగతి నివేదికలు తెలపబడతాయని ఎంపీడీవో ఆర్‌ఈవీ ఫణికుమార్ నాయక్ తెలిపారు. అందువలన తాగునీరు, విద్యపై ఎక్కువగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజిరెడ్డి మాట్లాడుతూ వేసవికాలం మొదలైందని, అధికారులు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సంకువారిగుంట, పిన్నింటివారిపాలెం, మోటుమాల గ్రామాల్లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. కొత్తపట్నం హైస్కూల్‌లో చిల్లచెట్లు తొలగించాలని కోరారని, వాటిని హైస్కూల్‌లో ఉన్న నిధులు ఉపయోగించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎంఈవో–2 పద్మావతి మాట్లాడుతూ నాడు–నేడు పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మండలంలో 8 హైస్కూళ్లలో 84.86 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 609 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 511 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. విద్యార్థులందరికీ విద్యా కానుక రావడం జరిగిందని, ఎన్నికల కోడ్ ఉన్నందున పంపిణీ చేయలేకపోయామని అన్నారు. డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, పీహెచ్‌సీలో ప్లేట్‌లెట్స్ కౌంట్ పరీక్షలు కూడా చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టాండింగ్ కమిటీ సమావేశం...

స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని కూడా శుక్రవారం నిర్వహించగా, సహజ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీ, మౌలిక సదుపాయాల కార్యచరణ కమిటీ, మానవ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీలతో తాగునీటిపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సైలెన్సర్లు మార్చిన బుల్లెట్ వాహనాలు సీజ్

మార్కాపురం టౌన్:

పట్టణంలో కొంతమంది యువకులు బుల్లెట్ వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా సైలెన్సర్లు ఏర్పాటు చేసుకుని శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ, రూరల్ ఎస్సైలు అబ్దుల్ రెహమాన్, వెంకటేశ్వరనాయక్‌తో కలిసి శుక్రవారం వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అధిక శబ్దంతో పట్టణంలో తిరుగుతున్న బుల్లెట్ వాహనాలను గుర్తించి ఫైన్ వేసి సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయం



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయమని ఆ పార్టీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని చీమలమర్రి గ్రామంలో శుక్రవారం గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి వెంకటేశ్వర్లు, యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జునను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించుకోవాలని, తద్వారా జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నారా చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ అధికార దాహంతో ప్రజలకు మోసపూరిత వాగ్దానాలిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ కూటమికి, చంద్రబాబుకి గుణపాఠం చెప్పేందుకు మేరుగు నాగార్జునతో పాటు బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగాం సురేష్ను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దాసరి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ అత్యాల అంకయ్య, జడ సుగుణరావు, మాగులూరి ఇమ్మానుయేలు, మాగులూరి వెలుగొండయ్య, జడ రాజు, జడ మరియదాసు, చీదర్ల శేషు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నాన్నను ఆశీర్వదిస్తే మీ రుణం తీర్చుకుంటా

● వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి



రాజుపాలెంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య దంపతులు

రాజుపాలెం (కొత్తపట్నం): నాన్న బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆశీర్వదిస్తే మీ రుణం తీర్చుకుంటానంటూ వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో సతీమణి శ్రీకావ్యతో కలిసి శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం చేశారు. మీ పిల్లలకు అమ్మ ఒడి, అన్నదాతలకు రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, చేయూత, తదితర పథకాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మాకు పథకాలన్నీ వస్తున్నాయని, మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నామని స్థానికులు తెలిపారు. ప్రతి కుటుంబం ఎంతో ఆనందంగా ఉందని, తమ పట్ల అంతేస్థాయిలో ఆదరణ చూపుతోందని ప్రణీత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 34 రకాల సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఐదేళ్లుగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం వర్తించిందని వివరించారు. ఒక్క రాజుపాలెం గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులకే గత ఐదు సంవత్సరాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా రూ.24.75 కోట్ల నగదు అకౌంట్లలో జమైందని తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ మళ్లీ అమలు కావాలంటే వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక...

రాజుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు 30 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి బాలినేని ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య దంపతులు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరామని వారు తెలిపారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి కోటేశ్వరరావు, సర్పంచ్ కొండూరి పోలమ్మ, గోవింద్, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఊడా సుబ్రహ్మణ్యం, మార్టూరి చక్రారెడ్డి, సామంతుల శేఖర్‌రెడ్డి, మార్టూరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.